ప్రజాశక్తి

బుధవారం 08 మే 2024 | 8 పేజీలు



కర్నూలు



నంద్యాల

పత్తికొండలో పోటాపోటీ

- రెండో సారీ వారే ప్రత్యర్థులు - ఇండియా వేదిక తరపున బరిలో సిపిఐ అభ్యర్థి

పత్తికొండలో ఈ ఎన్నికల్లో పోటాపోటీ నెలకొంది. రెండో సారీ వారే ప్రత్యర్థులుగా తలపడనున్నారు. ఈ సారి ఇండియా వేదిక తరపున సిపిఐ అభ్యర్థి బరిలో నిలిచారు. దీంతో పత్తికొండ పీఠాన్ని ఈ సారి ఎవరు దక్కించుకుంటారోనని ఉత్కంఠ నెలకొంది...



వైసిపి అభ్యర్థి శ్రీదేవి



టిడిపి అభ్యర్థి శ్యాంబాబు



సిపిఐ అభ్యర్థి రామచంద్రయ్య

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

జిల్లాలో ఎన్నికల జోరు ఊపందుకుంది. జిల్లాలోని పత్తికొండ నియోజకవర్గంలో పోటా పోటీ నెలకొంది. ఆ అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి ఈ ఎన్నికల్లో తొమ్మిది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. టిడిపి తరపున కెఇ.శ్యాం కుమార్, వైసిపి తరపున కంగాటి శ్రీదేవి, ఇండియా వేదిక తరపున సిపిఐ

వార్త 3లో

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	సమీప ప్రత్యర్థి
2019	కంగాటి శ్రీదేవి (వైసిపి)	కెఇ శ్యాం కుమార్ (టిడిపి)
2014	కెఇ కృష్ణమూర్తి (టిడిపి)	కె హరిచక్రపాణిరెడ్డి (వైసిపి)
2009	కెఇ ప్రభాకర్ (టిడిపి)	ఎస్‌వి మోహన్‌రెడ్డి (కాంగ్రెస్)
2004	ఎస్‌వి సుబ్బారెడ్డి (టిడిపి)	పి.నీరజారెడ్డి (స్వతంత్ర)
1999	ఎస్‌వి సుబ్బారెడ్డి (టిడిపి)	కె సాంబశివరెడ్డి (కాంగ్రెస్)
1994	ఎస్‌వి సుబ్బారెడ్డి (టిడిపి)	పటేలు శేషిరెడ్డి (కాంగ్రెస్)
1989	పటేలు శేషిరెడ్డి (కాంగ్రెస్)	టి హుచ్చప్ప (టిడిపి)
1986 (ఉ.ఎ)	కె సుబ్బరత్నం (టిడిపి)	సోమేశ్వరరెడ్డి (కాంగ్రెస్)
1985	కె మహాబలేశ్వరగుప్త (టిడిపి)	పి రామకృష్ణారెడ్డి (కాంగ్రెస్)
1983	ఎం తిమ్మారెడ్డి (కాంగ్రెస్)	కె మహాబలేశ్వరగుప్త (టిడిపి)
1978	కెబి నరసప్ప (ఐ.కాంగ్రెస్)	పి రామకృష్ణారెడ్డి (స్వతంత్ర)
1972	కెబి నరసప్ప (కాంగ్రెస్)	ఈశ్వరరెడ్డి (సిపిఎం)
1967	కె ఈశ్వరరెడ్డి (సిపిఎం)	కెబి నరసప్ప (కాంగ్రెస్)
1962	కెబి నరసప్ప (కాంగ్రెస్)	ఎల్‌ఎన్ రెడ్డి (స్వతంత్ర)
1957 (ఉ.ఎ)	ఎల్‌ఎన్ రెడ్డి (స్వతంత్ర)	బి రెడ్డి (కాంగ్రెస్)
1955	హనుమంత రెడ్డి (కాంగ్రెస్)	కె.ఈశ్వరరెడ్డి (సిపిఐ)

అభివృద్ధిని మరిచిన

కాటసానిని సాగనంపండి

- సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్

- ఇంటింటి ప్రచారంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

నగరం నాకేం పట్టె అన్నట్లు, కల్లూరు అర్బన్ కాలనీల అభివృద్ధిని మరిచిన కాటసానిని రాంభూపాల్ రెడ్డిని ఇంటికి సాగనంపండని పాణ్యం అసెంబ్లీ సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయి ఓటర్లను కోరారు. కాంగ్రెస్, సిపిఐ పార్టీలు బలపరుస్తున్న ఇండియా కూటమి సిపిఎం పాణ్యం అసెంబ్లీ అభ్యర్థి డి గౌస్ దేశాయి విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం కర్నూలు నగరంలోని 21వ వార్డు పరిధిలో ఉన్న మిల్ట్రీ క్యాంటీన్, ఎల్ఐజి, సాయిబాబా దేవాలయం ఏరియాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుత్తి కొడవలి నక్షత్రాన్ని గెలిపించాలని కోరారు. సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. నరసింహులు నగర నాయకులు కెవి జనార్దన్ రావు, హమాలి యూనియన్ కార్యదర్శి చెన్నయ్యల సారథ్యంలో జరిగిన ప్రచారం సందర్భంగా శ్యామలనగర్, సోమప్ప కాలనీలలోని ప్రజలు సిపిఎం పార్టీ ఇండియా కూటమి పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్ దేశాయిని పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రచార క్యాంపియన్ లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్. రాధాకష్ణ, ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వెంకట స్వామి పాల్గొని సిపిఎం అభ్యర్థి డి. గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని ప్రజలనుకోరారు.



ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు ప్రభాకర్‌రెడ్డి, అభ్యర్థి గౌస్‌దేశాయ్

ఈ ప్రచార యాత్ర మహాలక్ష్మి నగర్, హౌసింగ్ బోర్డ్, ఎఫ్‌సిఐ కాలనీ, కిసాన్‌నగర్, ఎన్‌జిఓస్ కాలనీల గుండా కొనసాగింది. కాలనీ ప్రజలు తమ కాలనీ సమస్యలను అనేకం అభ్యర్థి దృష్టికి తీసుకువచ్చారు. అన్ని కాలనీల్లోను తాగునీరు రోజు మార్చి రోజు వస్తున్నాయని, పనులు మానుకొని మరీ నీళ్లుపట్టుకోవలసిన పరిస్థితి ఉన్నదని, రోడ్లు, డ్రైనేజీ కాలువలు గత 20 సంవత్సరాలుగా అడుగుతున్నా.. పాలకులు పట్టించుకోవడంలేదని, పార్కులు అభివృద్ధి చేయమని అడిగినా పట్టించుకోవడంలేదని తెలిపారు. అన్నిరకాల ధరలు పంచారని ప్రజలు వాపోయారు. సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డి. గౌస్ దేశాయి స్పందించి మాట్లాడుతూ సిపిఎం పార్టీని పాణ్యం నియోజకవర్గంలో గెలిపిస్తే, మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించి, కాలనీల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ప్రజలకు రోజూ తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ కాలువలు, రోడ్లు నిర్మిస్తామని, ప్రజలకు ఆహ్లాదకరన్ని కల్పించేటువంటి పార్కులను ఏర్పాటు చేయించి అభివృద్ధి చేయిస్తామని, ఇంటి పన్ను, చెత్త పన్ను కరెంటు చార్జీలు పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించేందుకు పోరాడుతానని ఉద్యోగులు, యువకులకు ఉపాధికల్పన విషయంలో, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం అసెంబ్లీలో పోట్లాడుతా మని ప్రజల సమస్యలపై

వార్త 3లో

పోస్టల్ బ్యాలెట్లలో

ధన ప్రవాహం...

- అధికార, ప్రతిపక్ష పార్టీలు పోటా పోటీగా బహిరంగంగా డబ్బుల పంపిణీ

- పోలీసులపై రాజకీయ నాయకుల బెదిరింపులు

ప్రజాశక్తి -పత్తికొండ

నియోజకవర్గ కేంద్రం పత్తికొండలో పోస్టల్ బ్యాలెట్‌లలో ధన ప్రవాహం కొన సాగుతుంది. అధికార, ప్రతిపక్ష పార్టీలు పోటాపోటీగా ఉద్యోగుల ఓట్లను సంతలో పశువుల కంటే హీనంగా రూ.2 వేలకు కొనుగోలు చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు బహిరంగంగా డబ్బులు పంపిణీ చేస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పోలింగ్ జరిగే ప్రదేశంలో 144 సెక్షన్ అమలులో ఉందని గుంపులు గుంపులుగా ఉన్న రాజకీయ నాయకులను దూరంగా వెళ్లిపోండి అని



డబ్బులు పంపిణీ చేస్తున్న నాయకులు

వార్త 3లో



ప్రచార పత్రం విడుదల చేస్తున్న అధికారులు

ఓటరు అవగాహన

ప్రచార పత్రం విడుదల

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కర్నూలు ఓటర్లు తమ ఓటు హక్కును సామజిక బాధ్యతగా భావించి పెద్దఎత్తున పోలింగులో పాల్గొనాలని కలెక్టరు డాక్టర్ జి.సృజన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వీప్ (ఆధ్వర్యంలో చేపట్టిన ఓటరు అవగాహన ప్రచార పత్రాన్ని కలెక్టరు క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి పివి.రమణ, మెప్మా ప్రాజెక్టు డైరెక్టరు శివలీల పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధులు

- హోమ్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, జెసి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హోమ్ ఓటింగ్ ప్రక్రియ ద్వారా జిల్లాలో ఉన్న వయోవృద్ధులకు, వికలాంగులకు ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించామని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు.మంగళవారం హోమ్ ఓటింగ్ ద్వారా కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలోని వయోవృద్ధురాలు కుమ్మరి వెంగమ్మ (87), కల్లూరు మండలం లక్ష్మీ టౌన్ షిప్ లో వయోవృద్ధుడు మల్లికార్జున రావు (86) లకు ఓటు హక్కు వినియోగించుకున్న సందర్భంగా ఈ ప్రక్రియను కలెక్టర్ పరిశీంచారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు 85సం.లు పైబడిన వారికి , పిడబ్ల్యుడి ఓటర్లు ఎవరైతే ఇంటి వద్దనే ఓటు వేస్తామని దరఖాస్తు చేసుకున్న వారు వారికి హోమ్ ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ సౌకర్యం కల్పించామని కలెక్టర్ పేర్కొన్నారు.. కర్నూలు మండలం, ఉల్చాల గ్రామంలో కుమ్మరి వెంగమ్మ (87) సం.ల వృద్ధ మహిళకు, కల్లూరు మండలం లక్ష్మి టౌన్ షిప్‌లో ఉన్న మల్లికార్జున రావు (86) అనే వయోవృద్ధుడికి హోమ్ ఓటింగ్ విధానం ద్వారా ఓటు హక్కు అవకాశం కల్పించామన్నారు. ముందుగానే వీరికి సమాచారం అందించామన్నారు. కార్యక్రమంలో పాణ్యం రిటర్నింగ్ అధికారి,జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, కోడుమూరు రిటర్నింగ్ అధికారి శేషిరెడ్డి, కల్లూరు తహశీల్దార్ మునివేలు పాల్గొన్నారు.



పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్, జెసి

Annexure-27
FORMAT C-1
Declaration about Criminal Cases

(As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **AKHILA PRIYA BHUMA,**
H.No. 8-1-65, TB Road, Allagadda, Nandyal Dist.
Name of Political Party : **TELUGU DESAM PARTY**
(Independent candidates should write "Independent "here)
Name of the Election : **A.P. Assembly General Elections - 2024**
Name of the Constituency : **134 - Allagadda Assembly Constituency**

I, BHUMA AKHILA PRIYA (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

Sl.No.	Name of Court	Case No. And dated	Status of case(s)	Section(s)of Acts concerned and brief description of offence(s)
1	Trial will be commenced before JFCM Court, Allagadda	1) Crime No. 33/2024 of Sirvella Police Station, Sirvella Dated:1st week of April-2024	No Charge sheet is filed till now and Pending	Section 188, 153 r/w and 34 of IPC Disobedience to order promulgated by public servant and giving provocation with intent to cause riot Violation of model code of conduct of Elections.
2	Bindover case before executive magistrate, Sirivella.	2) Crime No. 28/2024 of Sirvella Police Station, Sirvella Dated: 1st week of April-2024	Pending	Section 151 of Cr.P.C . Preventive arrest No charge as it is Bind over case
3	Trial will be commenced before JFCM court, Koilakuntla.	Crime No. 24/2024 of Uyyalawada Police Station, Uyyalawada, Dated:28-03-2024	No Charge sheet is filed till now and pending	Section 171 and 188 of IPC Disobedience to order promulgated by public servant and giving provocation with intent to cause riot Violation of model code of conduct of Elections
4	Addl JFCM Court, Nandyal	Crime No. 140/2023 of Nandyal III town Police Station, Nandyal, Dated: Not known	Pending	Section 153(a), 505, 188, r/w 34 of IPC. Promoting enemity statement conducting to public mischief disobedience order of public servant
5	Bindover case before executive magistrate, Nandyal.	Crime No. 133/2023 of Nandyal III town Police Station, Nandyal, Dated:09-09-2023	Pending	Sections 151 of Cr.P.C . Preventive arrest of commission of C.O. Bind over case
6	Asst Sessions Judge court, Nandyal	Crime No. 98/2023 of Nandyal Taluk Police Station, Nandyal, Dated:16-05-2023	Charge Sheeted and No summons received from the Hon'ble Asst. Sessions Judge Court, Nandyal and is Pending	Sections 324, 307, 120 (b) of IPC. Simple hurt, Attempt to commit murder by way of conspiracy
7	Bindover case before executive Magistrate, Allagadda.	Crime No. 7/2023 of Allagadda town Police Station, Allagadda, Dated: Not known.	Pending	Section 151 of Cr.P.C . Preventive arrest of commission of C.O. Bind over case
8	JFCM court, Allagadda	Crime No. 36/2022 of Allagadda town Police Station, Allagadda, Dated:17-03-2020	Charge Sheet filed and not yet numbered and is Pending	Sections 447, 384, 427, 120 (b) r/w 34 of IPC Criminal trespass Extortion, mischief criminal intimidation with conspiracy
9	Charge Sheeted and Numbered as PRC 36/2022. Of XI Addl. Chief Metropolitan Magistrate Court, Ranga Reddy District, Telangana.	Crime No. 6/2021 of Boyinapalle Police Station, Hyderabad, Dated:06-01-2021	Pending	Sections 147, 120(b), 452, 419, 341, 342, 506, 365, 324, 385, 395, 170, 467, 468, 471 and 420 of IPC r/w Section 149 of IPC. House trespass, conspiracy, cheating wrongful restraint Kidnap and forgery for cheating and cheating with common intension
10	Charge Sheeted and not yet numbered before 1st Addl. JFCM cum CID designated Court, Kurnool.	Crime No.23/2020 of A.P. CID -II, Kurnool, Dated: Prior to 12-05-2020	Pending	U/s 153 (a), 188, 505 (2), 506, 295 (a) of IPC, 54 DMA 2005. Provocation with intent to cause riot injury, place of worship with intent to insult the religion Violation of orders of Public servant, threatening with unparliamentary language ..
11	Eliminated me from the Charge Sheet filed by Chinna Chowk Police Station, Kadapa.	Crime No. 72/2020 of Chinna Chowk Police Station, Kadapa, Dated:not known	Pending	Sections 120(b), 115, 302 r/w 34 of IPC and Section 25 (1) (b)(b) of ARMS Act.. Attempt of murder with conspiracy and possession of illegal arms
12	Trial will be commenced before JFCM Court, Allagadda.	Crime No. 277/2020 of Allagadda town Police Station, Allagadda, Dated:16-12-2020	Pending	Sections 143, 188, 269, 341, r/w 149 of IPC. Disobedience of order of public servant Wrongful restraint and violating police code with common intention.

Sd/ AKHILA PRIYA BHUMA
Contesting Candidate Telugu Desam Party
134 - Allagadda Assembly Constituency

తాగునీటి కోసం తప్పని తంటాలు

రిచ్‌మెంట్ కాలనీకి వారం రోజులుగా అందని వైనం-వేలు ఖర్చుచేస్తున్న ప్రజలు

విద్యుత్ సాకు చెబుతున్న కార్పొరేషన్ అధికారులు -సమస్యను పరిష్కరించాలని పిపిఎస్ఎస్ వినతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎప్పుడూ లేనంతగా ఎండ వేడిమి పెరిగి నీటి వాడకం కూడా గతంలో కంటే ఎక్కువగా పెరిగింది. పెరిగిన జనాభాకు కావాల్సినంత నీరు సరఫరా చేసేందుకు తాగునీటి శుద్ధి కేంద్రాలు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, తాగునీటిని సరఫరా చేసే పైపులైన్ల ఏర్పాట్లపై పాలకులు, ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ పెట్టలేదని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి విమర్శించారు. నగరపాలక సంస్థ పరిధిలో కొత్తగా విలీనమైన అనేక కాలనీలలో రోజుల తరబడి నీళ్ల కోసం ఎదురు చూసే పరిస్థితి ఏర్పడింది. ఉదాహరణకు రేడియో స్టేషన్ సమీపంలోని రిచ్మెంట్ కాలనీలో తాగునీటి సమస్య ఏర్పడి వారం రోజులు అవుతుంది. కొంతమంది వేల రూపాయలు ఖర్చుపెట్టి నీళ్ల ట్యాంకర్లు తెప్పించు కుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఇంజనీర్లను సంప్రదించగా విద్యుత్ అంతరాయం కలగడంతో గంటల తరబడి శుద్ధి కేంద్రాలు పంపు హౌస్ నిలిచిపోతున్నాయని, దీనివల్ల నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని అంటున్నారు. విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్‌ను సంప్రదించగా తగినంత విద్యుత్తును సరఫరా చేస్తున్నామని కొన్ని సందర్భాలలో అప్పుడప్పుడు అంతరాయం కలుగుతుందని అన్నారు. నగరంలో 30శాతం ఎసిలు పెరిగాయనీ... ఒకేసారి అందరూ ఎసిలు ప్రారంభించడంతో కొన్ని సందర్భాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఎక్కువ మందిని సిబ్బందిని పెట్టి లోపాలను సరిదిద్దుతామని హామీ ఇచ్చారు. మునుగాలపాడు సమీపంలోని తాగునీటి శుద్ధి కేంద్రాలకు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో తగినంత నీరు నిల్వ ఉంచేందుకు పంప్ హౌస్‌లకు విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా అందించాలని కోరుతూ పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం డిఇ విజయభాస్కర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రతినిధి బృందంలో సంఘం నగర నాయకులు కె. శ్రీనివాసులు, ఎన్ శ్రీనివాసరెడ్డి, పీటర్, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



డిఇ విజయభాస్కర్‌కు వినతిపత్రం ఇస్తున్న పట్టణ పౌరసంక్షేమ సంఘం నాయకులు ఇ.పుల్లారెడ్డి, ఇతర నాయకులు



ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

కాటసానిని సాగనంపండి

మొదటి పేజీ తరువాయి...

ప్రజల గొంతుకనై అసెంబ్లీలో పోరాడుతానని హామీ ఇచ్చారు. ఇండియా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను సిపిఎం పార్టీ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. సిపిఎం జిల్లా నాయకులు ఎండి.ఆనంద్‌బాబు, మారెళ్ళ విజయ్, సిపిఎం నగర నాయకులు కె,రామకష్ణ, ఆర్. కష్ణ , లక్ష్మన్న, ఆటో యూనియన్ న్యూ సిటీ కార్యదర్శి బి.రాధాకృష్ణ, వలి, ఎస్. మాలిక్, సీతమ్మ, ఆటో యూనియన్ ఓల్డ్ సిటీ కార్యదర్శి మహమూద్, కుమార్, హమాలి యూనియన్ నాయకులు లక్ష్మన్న, ఆదిశేషన్న, శేఖర్, మధు, ఎన్.నాగరాజు ఎన్.ఎల్లయ్య, సిపిఎం నాయకులు ఆర్.శేషంరాజు, ఎస్.అజ్మత్, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి : టిడిపి

ప్రజాశక్తి - హోళగుంద

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య తెలిపారు. మంగళవారం హోళగుంద 4వ వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రం దివాలా తీస్తుందని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా, సురక్షితంగా జీవించాలంటే టిడిపికి ఓటు వేయాలని కోరారు. ఐదేళ్ల వైసిపి పాలనలో దోచుకొని, దాచు కోవడానికే సరి పోయిందని, అభివృద్ధి ఎక్కడా జరగలేదని విమ ర్శించారు. టిడిపి అధి కారంలోకి వస్తే ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని తెలిపారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.వీరభద్ర గౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి మాజీ కన్వీనర్ కోనేరు దుర్గయ్య, మైనార్టీ సంఘం నాయకులు ఆదాం, కాకి సీతయ్య, డి.వెంకటేష్, బిజెపి నాయకులు చిదానంద, టిడిపి నాయకులు ఈరప్ప, ఎర్రి స్వామి, రాజన్న, లక్ష్మన్న, మల్లయ్య, సూరన్న పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘువేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘువేంద్ర రెడ్డి తెలిపారు. మంగళవారం కోసిగిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా మేనిఫెస్టో రూపొందించారని తెలిపారు. టిడిపి ప్రభుత్వంతోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమని చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా నాగరాజుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ పల్లెపాడు రామిరెడ్డి, ముత్తారెడ్డి, మండల కన్వీనర్ జ్ఞానేష్, మాజీ జడ్‌పిటిసి లాయర్ వెంకటేష్, వక్రాణి వెంకటేశులు, చింతలగేని నర్సిరెడ్డి, అరివిలి వీరేష్, జనసేన ఇన్‌ఛార్జీ లక్ష్మన్న, ఎస్.ఈరన్న, పేరిలి అనూమేష్, పెండేకంటి రాముడు, భరద్వాజ్ శెట్టి, నాడిగేని అయ్యన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాఘువేంద్ర రెడ్డి



పెద్దకడబూరులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

బాలనాగిరెడ్డి గెలుపు కోసం ప్రచారం

ప్రజాశక్తి - పెద్దకడబూరు

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి గెలుపు కోసం వైసిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంగళవారం మండలంలోని కంబదహాళ్, కొత్త గొల్లలదొడ్డి, బాపురం గ్రామాల్లో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ప్రియాంక, వీణమ్మ, కుమారి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు బాపురం గ్రామంలో వెలసిన శ్రీగంగాభవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసిపి బాపురం నాయకులు హనుమంత రెడ్డి పాల్గొన్నారు.

బాలనాగిరెడ్డిని మళ్లీ గెలిపించుకుంటాం

కౌతాళం : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డిని మళ్లీ గెలిపించుకుంటామని వైసిపి కుమ్మలనూర్ క్యాంపు నాయకులు అనిల్‌కుమార్, బుచ్చిరాయుడు, నరసింహులు, శ్రీనివాసులు, మల్లేష్, చక్రవర్తి, రాజశేఖర్, సతీష్ కుమార్, శ్రీనివాస్, నాగరాజు, రాంబాబు తెలిపారు. బుధవారం క్యాంపులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు పార్టీని గెలిపిస్తాయని తెలిపారు. బాలనాగిరెడ్డి సహకారంతో మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. సాగు, తాగునీరు అందించడానికి వై.బాలనాగిరెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. బాలనాగిరెడ్డిని నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు. కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యను, మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాల నాగిరెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు.



కౌతాళంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

'టిడిపి జెండా ఎగురవేస్తాం'

ప్రజాశక్తి - కౌతాళం

ఈ ఎన్నికల్లో మంత్రాలయం గడ్డపై టిడిపి జెండా ఎగురవేస్తామని టిడిపి నాయకులు సురేష్ నాయుడు, చెన్న బసప్ప, అడివప్ప గౌడ్, కొట్రేష్ గౌడ్, వెంకటపతి రాజు పేర్కొన్నారు. మంగళవారం ఉరుకుంద, మేళిగనూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చంద్రబాబు నాయుడు దూర దృష్టితో ప్రజలకు పథకాలను అందిస్తున్నారని తెలిపారు. కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి పంచలింగాల నాగరాజు, టిడిపి మంత్రాలయం అభ్యర్థి రాఘువేంద్ర రెడ్డిని గెలిపించాలని కోరారు. సతీష్ నాయుడు, చిరంజీవి, నరసన్న, స్టోర్ సిద్ధప్ప, బిజెపి నాయకులు నవి రామచంద్ర, జనసేన నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు.

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ

ఆలూరు : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ తెలిపారు. మంగళవారం మండలంలోని మొలగవల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపి, వైసిపిలు బిజెపికి కొమ్ముకాస్తున్నాయని విమర్శించారు. విభజన హామీలు అమలు కావాలన్నా, ప్రత్యేక హోదా రావాలన్నా దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలిపారు. వామపక్ష నాయకులు పి.హనుమంతు, నారాయణస్వామి, షాకీర్, భూపేష్, రామాంజినేయులు, చంద్రకాంత్ రెడ్డి, రంగన్న, రామాంజి, బంగారు ఈరన్న పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

జోరు పెంచిన టిడిపి

ప్రజాశక్తి - నందవరం

నియోజకవర్గంలో టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారంలో జోరు పెంచారు. మంగళవారం నందవరం, మాచాపురం, ముగతి, టి.సోమలగూడూరు, గురజాల, కనకవీడు, నాగలదిన్నె గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలను వివరించారు. జడ్‌పి మాజీ వైస్ ఛైర్మన్ పుష్పవతి, టిడిపి సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్, మాధవరావు దేశాయ్, నాగరాజు గౌడ్, గురురాజ్ దేశాయ్, వెంకట రామిరెడ్డి, రఘుమూర్తి స్వామి, ఖాసీం వలీ, భార్గవ, మడికాయల రాజు, డబ్బా ఈరన్న, వీరారెడ్డి, బాలరాజు, చంద్రశేఖర్, గోపాల్ రెడ్డి, మస్తాన్, వడ్డే గోపాల్, బోయ వీరేష్, రెహ్మాన్ పాల్గొన్నారు.

ఉమ్మడి మేనిఫెస్టోతో అభివృద్ధి, సంక్షేమం

టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రూపొందించిన ఉమ్మడి మేనిఫెస్టోతో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందుతుందని జడ్‌పి మాజీ వైస్ ఛైర్మన్ పుష్పావతి, టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నాగరాజు గౌడ్ తెలిపారు. మంగళవారం 30వ బూత్ మహిళలతో వారు మాట్లాడారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, ఉమ్మడి మేనిఫెస్టోతో ఆ ఇబ్బందులన్నీ తొలగిపోతాయని తెలిపారు. ప్రతి కుటుంబానికీ ఏదో ఒక సంక్షేమ పథకం కచ్చితంగా అందుతుందని చెప్పారు. సంక్షేమొక్కటే కాకుండా అభివృద్ధిపై కూడా టిడిపి దృష్టి పెడుతుందన్నారు. మస్తాన్, వడ్డే గోపాల్, వీరేష్, రెహమాన్, రఫీ, నాగప్ప, వెంకటేష్ పాల్గొన్నారు.



సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తున్న పుష్పావతి, నాగరాజు

పత్తికొండలో పోటాపోటీ

మొదటి పేజీ తరువాయి...

అభ్యర్థి పి.రామచంద్రయ్య బరిలో ఉన్నారు. శ్యాం కుమార్ మాజీ ఉప ముఖ్యమంత్రి కెఇ.కృష్ణమూర్తి కుమారుడు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి కంగాటి శ్రీదేవి చేతిలో ఓటమిపాలయ్యారు. కంగాటి శ్రీదేవి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. పి.రామచంద్రయ్య సిపిఐ రాష్ట్ర నాయకులుగా ఉన్నారు. వీరి ముగ్గురి మధ్య పోటాపోటీ నెలకొంది. ముగ్గురూ ప్రచారంలో జోరుగా ముందుకు సాగుతున్నారు. తమదే గెలుపని ఎవరకి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2019 ఎన్నికల్లోనూ కెఇ శ్యాం కుమార్, కంగాటి శ్రీదేవి తలపడ్డారు. రెండో సారి వారి ఇద్దరి మధ్య పోటీ సాగనుంది. ఈ నియోజకవర్గం నుంచి 2014లో కె.ఇ.కృష్ణమూర్తి ఆరోసారి పత్తికొండలో టిడిపి పక్షాన గెలిచి, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా, రెవెన్యూ శాఖ మంత్రిగా పని చేశారు. కృష్ణమూర్తి తన సమీప వైసిపి అభ్యర్థి కోట్ల హరిచక్రపాణి రెడ్డిని 7899 ఓట్ల ఆధిక్యతతో ఓడించారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన కె. లక్ష్మీనారాయణరెడ్డికి 31230 ఓట్లు తెచ్చుకుని డిపాజిట్ తెచ్చుకున్న అతి కొద్ది మంది కాంగ్రెస్ నేతలలో ఒకరిగా నిలిచారు. కెఇ.కృష్ణమూర్తి 2009లో డోన్ నుంచి గెలిచారు. పత్తికొండ నియోజకవర్గంలో టిడిపి మాజీ మంత్రి కెఇ. ప్రభాకర్ 2009లో ఎస్.వి. మోహనరెడ్డిని ఓడించారు. కెఇ ప్రభాకర్ 1996, 1999లలో డోన్ నుంచి గెలిచారు. 2009లో పత్తికొండ నుండి మూడోసారి గెలుపొందారు. కెఇ. కృష్ణమూర్తి ఐదుసార్లు అసెంబ్లీకి డోన్ నుంచి ఎన్నికకాగా ఆరోసారి పత్తికొండలో గెలుపొందారు. ఒకసారి లోక్‌సభకు గెలుపొందారు. ఎస్‌వి సుబ్బారెడ్డి ఐదుసార్లు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. పత్తికొండలో మూడుసార్లు, ఆళ్లగడ్డలో రెండుసార్లు గెలిచారు. ఈయన కుమార్తె శోభనాగిరెడ్డి మూడోసారి ఆళ్లగడ్డ నుంచి ఎన్నికయ్యారు. తండ్రికుమార్తెలు ఇద్దరూ కూడా అసెంబ్లీలో 1997 నుంచి 2004 వరకు సభ్యులుగా ఉండడం ఒక విశేషం. సుబ్బారెడ్డి కుమారుడు మోహన్ రెడ్డి కర్నూలు నుంచి వైసిపి పక్షాన గెలిచారు. పత్తికొండ నియోజకవర్గానికి 16 సార్లు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్, కాంగ్రెస్ ఐ కలిసి ఆరుసార్లు, టిడిపి ఏడుసార్లు, సిపిఎం ఒకసారి, వైసిపి ఒక సారి గెలుపొందాయి. ఒక ఇండిపెండెంటు గెలిచారు. 1985లో ఇక్కడ గెలిచిన మహాబలేశ్వరగుప్త హత్యకు గురికాగా, ఆ తరువాత జరిగిన ఉప ఎన్నికలో గుప్త భార్య సుబ్బరత్నం గెలిచారు. పత్తికొండలో కె.బి. నరసప్ప మూడుసార్లు గెలిచారు. నరసప్ప గతంలో జలగం మంత్రివర్గంలో సభ్యునిగా ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్లలో ధన ప్రవాహం...

మొదటి పేజీ తరువాయి...

పోలీస్ అధికారులు చెబితే, పోలీసులపై సైతం అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు దురుసుగా ప్రవర్తిస్తూ, బెదిరింపులకు గురి చేస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లోనే ఈ విధంగా ఉంటే, ఈనెల 13న జరిగే పోలింగ్ రోజు ఏ విధంగా ఉంటుందో వేచి చూడాలి. సంబంధిత జిల్లా అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తారా లేదా వేచి చూద్దాం.



సూపర్ సిక్స్ అమలు చేస్తే ఆర్థికంగా బౌల్డ్ ఖాయం

- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - ప్యాపిలి

చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ అమలు చేయాలంటే ఆర్థికంగా బౌల్డ్ కావడం ఖాయమని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెల్లడించారు. ఆకాశంలో చుక్కల్ని కూడా తెంపిస్తాననేలా అందులో ఆచరణ వీలుగాని హామీలున్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు హామీలు కొత్తేమోగానీ, అమలు చేయని చరిత్రలో మాత్రం ఆయన పాతేనన్నారు. మంగళవారం డోన్ మండలం మల్లెంపల్లె గ్రామంలో మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిపిల్లలకు రాయితీ బస్‌పాస్‌లు ఇవ్వడం వల్ల ఏపీఎస్‌ఆర్టీసీ నష్టాల పాలవుతుందని మనసులో మాట పుస్తకంలో ప్రచురించిన చంద్రబాబు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని ఎలా నెరవేరుస్తారో చెప్పాలన్నారు. ప్రధాన మంత్రి మోదీ ఫోటో లేని, ఎపి బిజెపి ఇంఛార్జ్ సిద్ధార్థ్ సింగ్ కనీసం ముట్టుకోని మేనిఫెస్టోకు విలువుందా అని ప్రశ్నించారు. చంద్రబాబు మాయ మాటలు, ఇబ్బడిముబ్బడి హామీలు తెలిసే బిజెపి దూరం జరిగిందన్నారు. డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి ముందు సొంత ఊరుకి రోడ్డేసుకుని అభివృద్ధి గురించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. డోన్ అభివృద్ధిపై ఆయన మాటలు కన్నతల్లికి పిరికెడు అన్నం పెట్టకుండా పినతల్లికి బంగారు గాజులు పెడతా అన్న చందంగా ఉందన్నారు. కోడుమూరులోని లద్దగిరిని తన సొంత గ్రామంగా చెప్పుకునే కోట్ల ఇపుడు ఆయన స్థానికత ఎక్కడో డోన్ ప్రజలకు తెలియజేయాల్సిన అవసరముందన్నారు. గత ఐదేళ్లు వైసిపి ప్రభుత్వంలో పల్లెలన్నీ ప్రశాంత వాతావరణంలో ఉన్నాయన్నారు. వాళ్లొచ్చిన 15 రోజుల్లోనే ఘర్షణలతో అరాచకాలు సృష్టిస్తున్నారన్నారు. గతంలోలాగే ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డికి ఎంపీ ఓటు, తనకు ఎమ్మెల్యే ఓటు ఫ్యాను గుర్తుకు వేయాలని ప్రజలను కోరారు.


మల్లెంపల్లె గ్రామంలో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన

ధర్మవరం నుంచి వైసీపీలోకి వరుస వలసలు : టిడిపికి చెందిన సుబ్బారెడ్డి స్వగ్రామం ధర్మవరంలో ఆదివారం 40 కుటుంబాలు, సోమవారం 65 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరాయి. అలాగే డోన్ మండలం లక్ష్మీపల్లెనుంచి 10 కుటుంబాలు మంత్రి క్యాంప్ ఆఫీస్‌లో వైసిపి కండువా కప్పుకున్నాయి. ఈ కార్యక్రమంలో మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, రామచంద్రుడు, పోస్ట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** మండలంలోని సిమెంట్ నగర్, బుగ్గానపల్లి, బుగ్గానపల్లి తండా గ్రామాల్లో మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం ఎంపీపీ బుగ్గల నాగభూషణం రెడ్డి, చైర్మన్ చలం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ పాణ్యం సిమెంట్ పరిశ్రమకు పునరుజ్జీవం పోసింది తామేనని అన్నారు. పరిశ్రమను మూపించాలనుకున్న టీడీపీ ద్యోగాలిస్తుందా అని ప్రశ్నించారు. మంచి చేసిన వైసిపికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ లక్ష్మీరెడ్డి, సచివాలయాల కన్వీనర్ చంద్రశేఖర్, కుంచే తిరుమలేశ్వర్ రెడ్డి, చంద్రారెడ్డి, మూర్తి జావలి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, సురేంద్ర నాథ్ రెడ్డి, పిట్టల మధు, సర్పంచ్ ఎస్తేరమ్మ, జాకోబ్, రాము నాయక్, చంద్రమోహన్ రెడ్డి, బాబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుష్ప్రచారమే అస్త్రంగా టిడిపి రాజకీయం

- ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల్లో దుష్ప్రచారమే అస్త్రంగా టీడీపీ నాయకులు రాజకీయానికి తెరలేపారని, ఇటువంటి నాయకులను వెనక్కునెట్టే సమయం ఆసన్నమైదని వైసిపి నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని 24వ వార్డులో కౌన్సిలర్ షేక్ షహనాజ్, ఇంచార్జి షేక్ రహంతుల్లా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి నంద్యాల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలను ప్రజలకు అందజేసి ఈనెల 13వ తేది జరుగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు అడ్వకేట్ శ్రీనివాసులు, మునయ్య, కబీర్, కలాం, సుభాన్, అబ్దుల్ సలాం, నబి రసూల్, గౌస్ ఆజాం, పఠాన్, ఇస్మాయిల్ ఖాన్, ఫారూక్, అబ్దుల్, నూర్ భాషా, అన్వర్, యేసు, ఆటో రఫీ, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రజలను ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర

నాయకుడంటే జగన్మోహన్‌రెడ్డి : బి.విరుపాక్షి

ప్రజాశక్తి - హోళగుంద

నాయకుడంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిలా ఉండాలని వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి తెలిపారు. మంగళవారం మండలంలోని నెరనికి, హెబ్బటం, వందవాగిలి, గజ్జహళ్లి గ్రామాల్లో ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విరుపాక్షికి క్రేన్‌తో గజమాల వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చంద్రబాబు 2014 ఎన్నికల్లో జనసేన, బిజెపితో జతకట్టి దొంగ హామీలిచ్చి ప్రజలను వంచించారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ అదే కూటమితో జతకట్టి సూపర్ సిక్స్.. సూపర్ సెవెన్.. సూపర్ టెన్ అంటూ నమ్మబలుకుతున్నారని తెలిపారు. మళ్లీ అదే కూటమి, మళ్లీ అదే సంతకం, మళ్లీ అవే మోసాలు, హిస్టరీ రిపీట్ అంటూ మండిపడ్డారు. రాజకీయ నాయకుడంటే ఒక మాట చెబితే ఆ మాట మీద నిలబడతాడనే నమ్మకం ఉండాలని తెలిపారు. అనంతరం హోళగుందలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు భారీగా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


విరుపాక్షికి గజమాల వేస్తున్న నాయకులు

మాదిగలందరూ టిజి భరత్‌ను గెలిపించాలి

- ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఎంఆర్‌పిఎస్ జాతీయ స్థాయిలో విస్తరించేందుకు సంపూర్ణ సహకారం అందించిన టిజి కుటుంబం రుణం తీర్చుకునే సమయం వచ్చిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టిజి భరత్‌ను ఆయన కార్యాలయంలో మందకృష్ణ కలిసి మాట్లాడారు. ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పారు. మందకృష్ణ మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, టిడిపి, జనసేన, బిజెపి కూటమిని బలపరుస్తుందన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదలుపెట్టిన రోజుల్లో ఉద్యమాన్ని ముందుకు నడిపించేందుకు సీనియర్ నాయకుడు, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్ మర్చిపోలేని సహకారం అందించారనిచెప్పారు. ఎంఆర్‌పిఎస్ అంటే ఇప్పుడు దేశ వ్యాప్తంగా అందరికీ తెలుసన్నారు. టిజి భరత్‌ను అఖండ మెజారిటీతో గెలిపించేందుకు మాదిగలు, ఉప కులాలు నిద్రాహారాలు మాని కష్టపడాలని కోరారు.


టిజి భరత్‌కు మద్దతు తెలుపుతున్న మందకృష్ణ

టిడిపి, వైసిపి దొందు.. దొందే

- కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ యాదవ్

ప్రజాశక్తి - ఆదోని

ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసే ప్రధాని మోడీని గద్దె దింపాలంటే కాంగ్రెస్‌కే సాధ్యమని, టిడిపి, వైసిపికి ఓటు వేస్తే బిజెపికే వెళ్తుందని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఆదోనిలోని రాయనగర్, అమరావతి నగర్, పర్వతాపురం, మధిర, పెద్దహరివాణం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తూ, ప్రజాసేవ చేసేందుకు తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు దిలీప్ ఢోకా, దేవిశెట్టి వీరేష్, సిపిఎం నాయకులు వెంకటేశులు, పిఎస్.గోపాల్, సిపిఐ నాయకులు సుదర్శన్, కల్లుబావి రాజు ఉన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

సొంతూరికి తాగునీరివ్వలేని బాలనాగిరెడ్డి

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి, ఎంపీ అభ్యర్థి నాగరాజు

ప్రజాశక్తి - పెద్దకడబూరు

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా సొంతూరు రాంపురానికి తాగునీరు అందించలేదని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి విమర్శించారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దకడబూరులో నిర్వహించిన రోడ్ షో పాల్గొని మాట్లాడారు. వైసిపి హయాంలో నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని, గ్రామాల్లో కనీసం తాగునీరు అందించలేదని తెలిపారు. బాలనాగిరెడ్డి, ఆయన అనుచరులు ప్రజల సమస్యలను గాలికి వదిలేసి అక్రమ సంపాదన కోసమే పాకులాడుతున్నారని విమర్శించారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో ఎమ్మెల్యేగా ఎన్.రాఘవేంద్ర రెడ్డిని, ఎంపీగా నాగరాజును గెలిపించాలని కోరారు. టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, నాయకులు ఏసేపు, మల్లికార్జున, నరసన్న, హనుమంతు రెడ్డి, విజయ్ కుమార్, సుధాకర్, అంజినయ్య పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మేనిఫెస్టో మోసగాడు చంద్రబాబు

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

మేనిఫెస్టో మోసగాడు చంద్రబాబు అని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి విమర్శించారు. మంగళవారం మండలంలోని ఐరన్‌గల్, జంపాపురం, సజ్జలగుడెం, దేవరబెట్టు, చిన్నభూంపల్లి, పెద్దభూంపల్లి, దొడ్డి బెళగల్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వైసిపి ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. చంద్రబాబు కల్లబొల్లి మాటలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేశారని కొనియాడారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా బివై.రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.


బాలనాగి రెడ్డికి హారతులతో స్వాగతం పలుకుతున్న చిన్నారులు

రైతులకు రుణమాఫీ చేస్తాం

- కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణ దొర

ప్రజాశక్తి - కౌతాళం

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ కృష్ణ దొర తెలిపారు. మంగళవారం మండలంలోని మురళి, కుమ్మలనూరు, నదీచాగి తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల కోసం పని చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగు, తాగునీరు అందిస్తామన్నారు. కర్నూలు ఎంపీ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్, మంత్రాలయం అభ్యర్థి మురళీ కృష్ణ దొరకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిపిఎం సీనియర్ నాయకులు మల్లయ్య, రాముడు, గోపాల్, చిన్న బాబు, హనుమయ్య, వీరేష్ పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు : బుట్టా సాహితీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వైసిపికి రెండు కళ్లు అని వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక కోడలు బుట్టా సాహితీ తెలిపారు. మంగళవారం పట్టణంలోని 22వ వార్డులో వైసిపి అభ్యర్థి బుట్టా రేణుకకు, కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళారుల ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించారని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని తెలిపారు.


ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా సాహితీ

కాంగ్రెస్ అభ్యర్థి ఆర్థర్‌ను గెలిపించాలి : సిపిఎం


ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : ఎన్నికల్లో ఇండియా వేదిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోగురు ఆర్థర్‌ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.నాగేశ్వరరావు ప్రజలను కోరారు. మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అభ్యర్థి తోగురు ఆర్థర్‌కు మద్దతుగా సిపిఎం ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నాయకులు టి.గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బిజెపి, వైసిపి, టిడిపి ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎన్నికల్లో ఓడించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. టిడిపి, వైసీపీకి ఓటు వేస్తే బిజెపికి వేసినట్టేనన్నారు. అనంతరం తోగూరు ఆర్థర్ మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో బ్యాలెట్‌లో హస్తం గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించి మళ్లీ ఎమ్మెల్యేగా అసెంబ్లీ పంపాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.భాస్కర్ రెడ్డి, పి.పక్కిరి సాహెబ్, ఎస్.బాలయ్య, వెంకటేశ్వర రావు, టి.ఓబులేసు, శ్రీనివాసులు, కెవి.మదిలేటి, ఆంజనేయులు, నాగన్న, ఆకుల రాము, నర సింహుడు, ఈశ్వరమ్మ, హుస్సేనమ్మ, మద్దమ్మ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మహ్మద్ షరీఫ్, కౌన్సిలర్ ఉండవల్లి ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎం.నాగేశ్వరరావు

కాంగ్రెస్ పార్టీకి అవకాశమివ్వాలి : గోకుల్ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

గతం నుంచి స్థానికేతరులను ఎన్నుకున్న నంద్యాల నియోజవకర్గ ప్రజలు ఈ సారి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న తనకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే అభ్యర్థి గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి కోరారు. మంగళవారం పుల్లిమద్ది, మునగాల, రాయమల్పురం గ్రామాల్లో, నంద్యాల పట్టణంలోని 42 వార్డు బయటిపేటలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, చేపట్టే అభివృద్ధి, సంక్షేమాన్ని ఆయన ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.


ప్రచారం చేస్తున్న గోకుల్ కష్ణారెడ్డి

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి : సిపిఎం

ప్రజాశక్తి - పాణ్యం

ఈ ఎన్నికల్లో ఇండియా వేదిక పాణ్యం సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్‌ను, నంద్యాల ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్‌లను గెలిపించాలని సిపిఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు ఓటర్లను కోరారు. మంగళవారం పాణ్యం మండలం సుగాలితాండ గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎ రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రమేష్ నాయక్‌ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. తండాలో ప్రజలు తమ గ్రామానికి ఏ నాయకుడు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ ఈ సారి ఎన్నికల్లో సిపిఎంకు సుత్తి కొడవలినక్షత్రం గుర్తుకు, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని, తండా ప్రజలకు ఓటు నమూనా పత్రాలను పంపిణీ చేశారు. గెలిచిన వెంటనే తండాలోని సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు వి.సుబ్బరాయుడు, పసుపుల రమణ తదితరులు పాల్గొన్నారు. **గడివేముల :** సిపిఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ జిల్లా నాయకులు రణధీర్ ఆధ్వర్యంలో మండలంలోని బూజునూరు, కొర్రపోలురు, సోమాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడివేముల మండలంలోని అలగనూరు రిజర్వాయర్, వెలగమాన్ ఫీడర్ కాలువ పనులను పూర్తి కావాలంటే అసెంబ్లీలో మాట్లాడే వ్యక్తి ఉండాలన్నారు. అందుకోసం పాణ్యం నుంచి పోటీ చేసిన సిపిఎంఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని కోరారు. అలాగే నంద్యాల ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్‌కు ఓటు వేసి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బాలు సాములు చిన్న మారెన్న గంగులు ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న రాజశేఖర్, తదితరులు

నాగరాజు గెలుపు కోసం కుటుంబం విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు పార్లమెంట్ టిడిపి కూటమి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు గెలుపు కోసం కుటుంబ సభ్యులు విస్తృతంగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు.. నాగరాజు భార్య జయ సుధ, కుమార్తె రిషిత , బాబాయ్ మద్దిలేటి కర్నూలు నగరంలోని జోహారాపురం, కోడుమూరు నియోజకవర్గంలోని ఈ.తాండ్రపాడు గ్రామంలో డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు.. ప్రచారంలో భాగంగా కూటమి మ్యానిఫెస్టోలో ని పథకాల గురించి వివరించారు.. ఈ సందర్భంగా నాగరాజు భార్య జయ సుధ మాట్లాడుతూ తన ఓ సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అని, ఆయనకు ప్రజల కష్టాలు తెలుసన్నారు. తన భర్తను గెలిపిస్తే ప్రజల సమస్యలపై పోరాడతారన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న నాగరాజు కుటుంబ సభ్యులు

ఇంటింటి ప్రచారంలో వైసిపి అభ్యర్థులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు మండలం గార్గేయపురం గ్రామంలో ఇంటింటికి ప్రచారంలో కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మణి గాంధీ, కర్నూలు వైసిపి ఎంపీ అభ్యర్థి బివై రామయ్య, కోడుమూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రతీ ఒక్క కుటుంబం లబ్ది పొందిదన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన అందరికి అందాయని అన్నారు.. జగనన్న ప్రభుత్వంలో పల్లెలు, పట్టణాలు శరవేగంతో అభివృద్ధి చెందాయని, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగన్‌దని అన్నారు. జగనన్న చేసేది మాత్రమే చెబుతారని, చెప్పింది 100శాతం చేస్తారని అన్నారు.. మొన్న విడుదల చేసిన మేనిఫెస్టోలోని అన్ని పథకాలను తప్పక నెరవేర్చి, పేదవాళ్లకు అండగా ఉంటారని అన్నారు. ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తున్న చంద్రబాబుకు తగిన గుణపాఠం ఓటురూపంలో చెప్పి, టిడిపి కూటమికి డిపాజిట్లు కూడా రాకుండా బుద్ధి చెప్పాలన్నారు. ఈనెల13న ఫ్యాను గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను, ఎంపీగా బివై రామయ్యను గెలిపించాలని కోరారు. జడ్పిటిసి ప్రసన్నకుమార్, వైస్ ఎంపిపి నెహమియా, జెసిఎస్ కన్వీనర్ సత్యం రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు డి.వాసు, మండల కన్వీనర్ మహబూబ్ బాషా, గార్గేయపురం సింగిల్ విండో ప్రెసిడెంట్ వినయ్ కుమార్ రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ శేషి రెడ్డి, ఎంపిటిసి శేఖర్, తాండ్రపాడు మాజీ ఎంపిటిసి చిన్న లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.


గజమాల వేస్తున్న నాయకులు

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి : బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

తెలుగుదేశం ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఏ.కోడూరు, పార్నపల్లె, కాకునూరు, ఎర్రగుంట్ల, జి.లింగాపురం, పరమటూరు, సంత జుటూరు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి ఆ పార్టీ నాయకులు ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడానికి వస్తున్నారని, అలాంటివారినే నమ్మవద్దని ప్రజలను కోరారు. ఈ నెల 13న జరిగే పోలింగ్ రోజు టిడిపి సైకిల్ గుర్తుపై ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరికి, శ్రీశైలం ఎమ్మెల్యేగా తనకు రెండు ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎ.కోడూరు మధుసూదన్ రెడ్డి, పార్నపల్లె మురళీధర్ రెడ్డి, బుల్లెట్ రాఘవరెడ్డి, కాకునూరు డిష్ నాగేశ్వర్ రెడ్డి, ఎర్రగుంట్ల జగదీశ్వర్ రెడ్డి, రఘు స్వామి రెడ్డి, డి సిద్దయ్య, లింగాపురం షేక్ బాబు, హేమ సుందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, పరమటూరు రేగటి రంగస్వామి రెడ్డి, పబ్బతి మాధవరెడ్డి, సాయిబాబా రెడ్డి, ముమ్మడి నాగేంద్ర రెడ్డి, ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, సర్పంచ్ వెలగల రామచంద్రుడు, వెలగల తిరుపాల్ యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** శ్రీశైలం టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన కుమార్తె మేఘనా రెడ్డి మంగళవారం ఆత్మకూరు పట్టణం ఇస్లాం పేట కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డిని సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిపిన తర్వాత ఇంటింటికీ తాగునీరు, అర్హులైన ప్రతి కుటుంబానికి రెండు సెంట్ల స్థలంతో పాటు సూపర్ సిక్స్ పథకాలు అందిస్తామని ఆమె హామీనిచ్చారు.


లింగాపురంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా


ఆత్మకూరులో ప్రచారం నిర్వహిస్తున్న మేఘనా రెడ్డి

ఓటమి భయంతోనే

వైసిపి కార్యకర్తలపై దాడి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె : ఓటమి భయంతోనే టిడిపి నాయకులు, కార్యకర్తలు కూరగాయల మార్కెట్లో వైసీపీ కార్యకర్తలపై దాడులు చేశారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో జరిగిన దాడుల్లో గాయపడి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వైసిపి కార్యకర్తలను ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రశాంతంగా ప్రచారం చేసుకుంటున్న సమయంలో టిడిపి నాయకులు ఓడిపోతామనే భయంతో వైసిపి కార్యకర్తలపై దాడులు చేశారని పేర్కొన్నారు.

27 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - అవుకు : అవుకు పట్టణంలోని సచివాలయాల పరిధిలోని 27 మంది వాలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను వాలంటీర్లు ఎంపీడీవో మల్‌రెడ్డికి అందజేయడంతో ఆయన వాటిని ఆమోదించారు.

పెండింగ్ బిల్లులు మంజూరు : ఎంపిడిఒ

ప్రజాశక్తి కొత్తపల్లి : కొత్తపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో నిర్మించిన ప్రభుత్వ భవనాలకు పెండింగ్లో ఉన్న బిల్లులు మంజూరయినట్లు ఎంపీడీఓ జవహర్ బాబు మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని సచివాలయాలు, మినీగోకులాలు, హార్టికల్చర్ ప్లాంటేషన్, రైతుభరోసా కేంద్రాలకు చెందిన రూ.74 లక్షలు నిధులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు అయ్యాయన్నారు. ఈ నిధుల మొత్తాన్ని మెటిరియల్ పేమెంట్ కింద లబ్దిదారుల అకౌంట్లలోకి అప్‌లోడ్ చేశామన్నారు. అన్ని గ్రామాలలో ఈ ప్రక్రియ పూర్తి అయిందని, కొక్కెరంచ గ్రామానికి నిధులు సరికపోకపోవడంతో బిల్లులు జమ చేయలేదని తెలిపారు. వీటిని కూడా త్వరలో మంజూరు చేయిస్తామని చెప్పారు.

మోటార్ సైకిల్ బోల్తా - వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని కోటకొండ సమీపంలో ఉన్న చెంచుగూడెం మలుపు వద్ద మోటార్ బైకు అదుపుతప్పి కింద పడిన ఘటనలో భాస్కర్ (32) మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేఉసుకుంది. వివరాలు.. కోటకొండ గ్రామానికి చెందిన భాస్కర్, మయూర్‌లు గాజులపల్లె మెట్ట వద్దకు బైక్‌పై వెళ్లి పనులు ముగించుకొని తిరిగి గ్రామానికి వస్తున్న సమయంలో చెంచుగూడెం వద్దకు రాగానే అదుపుతప్పి కింద పడ్డారు. భాస్కర్, మయూర్‌లకు గాయాలయ్యాయి. వీరిద్దరిని నంద్యాల వైద్యశాలకు తరలించగా భాస్కర్ కోలుకోలేక మృతి చెందాడు.

నంద్యాలలో టిడిపి విజయం తథ్యం : ఫరూక్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : ఎన్నికల్లో నంద్యాలలో టిడిపి విజయం తథ్యమని నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం నంద్యాల మండలం సుగాలి మిట్ట, చాబోలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, మాజీ విత్తనాభివద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరి గారికి ఓటు వేసి వేపించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమేష్ నాయక్, కార్తీక్ నాయక్, విజయ్ నాయక్ , జనార్దన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బాలాజీ నాయక్, మోహన్ నాయక్, చాబోలు నాయకులు ఇలియాస్, ధనుంజయ, గుర్రప్ప, నాయుడు, భోగేశ్వర్ రెడ్డి, రామచంద్రుడు పాల్గొన్నారు.

జలకనూరులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - మిడుతూరు : మండలంలోని జలకనూరు గ్రామంలో టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుండం రమణారెడ్డి, మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి, గుండం నాగేశ్వర్ రెడ్డి, గుండం శివరామిరెడ్డి, గుండం కృష్ణారెడ్డి, గుండం కష్ణారెడ్డి, పేరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పేరెడ్డి వెంకట్ నాగిరెడ్డి, కే మద్దిలేటి రెడ్డి ఆధ్వర్యంలో నందికొట్కూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బాబు సూపర్ 6 పథకాలను వివరించి 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. సర్పంచి ఎల్లయ్య, ఆలిం భాష, మొయిద్దిన్, క్రిస్టఫర్, కోటి, రత్నం తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

శిల్పాను ఆశీర్వదించండి : బుడ్డా శేషారెడ్డి

ప్రజాశక్తి - వెలుగోడు

శ్రీశైలం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డిని, ఎంపి అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డిని వెలుగోడు ప్రజలు మరొకసారి ఆశీర్వదించాలని బుడ్డా శేషారెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, బుడ్డా శేషారెడ్డి, ఎంపిపి లాలం రమేష్, నసీరుల్లా ఖాన్, బళ్లాని సత్యంలు రోడ్ షో పట్టణంలోని మదీనా మసీదు, ఎస్ సి కాలని పాత బస్టాండ్ మీదుగా నిర్వహించారు. అనంతరం అరుగుల వద్ద ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడారు. టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాటలు అసభ్యకరంగా ఉన్నాయని అన్నారు. ఆయన ఎందుకు అలా వ్యాఖ్యానిస్తున్నారో ప్రజలకు తెలుసునని అన్నారు. మరోమారు జగనన్న ప్రభుత్వం రావాలని, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందాలని కోరారు. పార్టీలకు అతీతంగా పాలన అందించిన జగనన్నకు తోడుగా అందరం నిలబడాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం : హుస్సేన్ బాషా

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : రానున్న ఎన్నికల్లో ఆళ్లగడ్డలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని ఆళ్లగడ్డ అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ బాషా ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం ఆలమూరు గ్రామం లో ఇంటింటికి కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గానికి చెందిన ముస్లిం మైనార్టీ వారికి అవకాశం ఇచ్చిందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలందరు తనను అసెంబ్లీ కి పంపిస్తే ఆళ్లగడ్డను మరో కోనసీమగా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెస్లీ, డీసీసీ కార్యదర్శి మహబూబ్ బాష , సిరివెళ్ల మండల అధ్యక్షులు పసుపులేటి లక్ష్మీ నరసింహుడు, రుద్రవరం మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ఉయ్యాలవాడ మండలం అధ్యక్షులు దస్తగిరి, సిరివెళ్ల కన్వీనర్ సలీం భాష , పకద్దీన్, పారుక్, సలీం, హుస్సేన్, మాలికు, హాసన్, నజీర్, నవీన్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

వైసిపి కార్యకర్త మృతి

ప్రజాశక్తి - చాగలమర్రి : మండలంలోని ముత్యాలపాడుకు చెందిన వైసీపీ కార్యకర్త జమ్మలదిన్నె ఓబులేసు (48) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైసీపీ నియోజకవర్గ నాయకులు సిద్ధార్థరెడ్డి గ్రామానికి చేరుకొని ఓబులేసు మృతదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబీకులకు ప్రగాడ సంతాపం తెలియజేశారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సంతాపం తెలిపిన వారిలో వైసీపీ నాయకులు శేషు రమేష్, తబ్బిబ్బు బాబు, రహమాన్, సుబ్బరాయుడు, ప్రతాప్, నరసింహులు తదితరులు ఉన్నారు.

ఐటిఐలో ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తులు

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో మొదటి విడత ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డబ్ల్యూ రాజశేఖర్ మంగళవారం తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ఈనెల 10వ తేదీ నుండి జూన్ 10వ తేదీ సాయంత్రం 5:00 వరకు iti .ap.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జూన్ 10న ఐటిఐ కళాశాలలో సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసుకోవాలని, జూన్ 18 నుండి 26వ తేదీ వరకు డోన్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో జరుగు ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. విద్యార్థులకు కాల్ లెటర్స్ పంపడం జరగదని, ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

ప్రేమ పేరుతో వంచన

- యువతి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - ఆదోని

ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని మోసం చేయడంతో యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన పెద్దకడబూరు మండలం దేవిబెట్ట గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. యువతి బంధువుల వివరాల మేరకు... పెద్దకడబూరు మండలం దేవిబెట్ట గ్రామంలో నివాసం ఉంటున్న బంటుపల్లి ప్రశాంత్ కుమార్ కె.నాగలాపురం సచివాలయంలో జూనియర్ లైన్‌మేన్‌గా పని చేస్తున్నాడు. ఈయన తండ్రి చిన్న నరసన్న అలియాస్ లారెన్స్, తల్లి గిడ్డమ్మ అలియాస్ మరియమ్మ. ప్రశాంత్ కుమార్ దేవిబెట్ట గ్రామంలో ఉంటున్న యువతి దివ్య వెంట పడ్డాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు. అనంతపురంలోని ఎస్‌కె యూనివర్సిటీలో బిటెక్ రెండో సంవత్సరం చదువుతున్న దివ్యను పెళ్లి చేసుకుందాం రమ్మని యూనివర్సిటీ నుంచి ఆదోనికి తీసుకొచ్చాడు. శనివారం మధ్యాహ్నం ఆదోనిలో పెళ్లి బట్టలు షాపింగ్ చేశారు. ఆదివారం చర్చిలో పెళ్లి చేసుకుంటానని తన స్నేహితులతో, ఆదోని రూరల్ అసిస్టెంట్ ఇంజినీర్‌కు యువతిని చూపించి పెళ్లికి రావాలని కోరారు. సాయంత్రం ఆఫీస్‌కు వెళ్లి మూడు రోజులు సెలవు పెట్టి వస్తానని ప్రశాంత్ కుమార్ వెళ్లారు. సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి రాత్రి వరకు రాకపోవడంతో, యువతి ఎదురుచూసి బంధువుల ఇంటికి వెళ్లారు. 'నిన్ను పెళ్లి చేసుకోవడం మా అమ్మకు ఇష్టం లేదు. నిన్ను పెళ్లి చేసుకుంటే మా అమ్మ ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తోంది. నీవు నన్ను వదిలేయ్. నీ జ్ఞాపకాలతో జీవిస్తాను' అని రాత్రి యువతి సెల్ ఫోన్‌కు మెసేజ్ పెట్టాడు. ప్రేమ పేరుతో మోసం చేసిన ప్రశాంత్ కుమార్ తనను పెళ్లి చేసుకోవాలని, తనకు న్యాయం చేయాలని, న్యాయం జరిగేంత వరకు పోరాడతానని యువతి పేర్కొన్నారు. యువతి ప్రస్తుతం ఆదోని ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.



ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన దివ్య



ప్రశాంత్ కుమార్



ల్యాండ్ టైటిలింగ్ చట్టం గురించి వివరిస్తున్న బీవీ

'ల్యాండ్ టైటిలింగ్'ను రద్దు చేయాలి

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ

ప్రజాశక్తి - నందవరం

రైతులకు రక్షణ లేని ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నందవరం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్ రావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. భూ సమస్యలు నెలకొంటే కోర్టుల ద్వారా కూడా పరిష్కరించలేని క్లిష్ట పరిస్థితిని తీసుకొచ్చారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని చట్టాలను రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని మండిపడ్డారు. పాసుపుస్తకాలపై జగన్ ఫొటోలు చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఆ పాస్ పుస్తకాలను పెట్టుకుని బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. నాయకులు నాగరాజు గౌడ్, మాధవ రావు దేశాయ్, ఖాసీంవలీ, గురురాజ్ దేశాయ్, చిన్న రాముడు, గోపాల్, నరసింహులు, బ్రహ్మానందరెడ్డి, గజేందర్ రెడ్డి, జనసేన ఎల్లప్ప పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్

ప్రజాశక్తి - ఆదోని



ఓటు వేసిన ఉపాధ్యాయులు

ఆదోని నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ మంగళవారం రెండో రోజూ కొనసాగింది. మొదటిరోజు నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ 671 ఓటింగ్ పోలింగ్ జరిగిందని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదోని నెహ్రూ మెమోరియల్ స్కూల్‌లో 6, 7, 8న పోస్టల్ బ్యాలెట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు నియోజకవర్గానికి సంబంధించి 613 ఓట్లు పోలైనట్లు చెప్పారు. మొదటిరోజు పోలింగ్ ముగిసే సమయానికి 671 ఓట్లు పోలైనట్లు తెలిపారు. మంగళవారం అత్యధిక శాతం ఉద్యోగులు, అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఇతర ప్రభుత్వ సిబ్బంది పాల్గొని ఓటుహక్కును వినియోగించుకున్నారని చెపాపరు. ఆదోని ఎంపిడిఒగా పని చేసి ఇటీవల బదిలీపై వెళ్లిన గీతా వాణి ఆదోనిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆదోని ఆర్‌టిఒ కార్యాలయం ఎమ్‌విఐ అధికారిణి శశిరేఖ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

ఆదోనిలోని మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఆదోని ఎన్నికల అధికారి శివ నారాయణ శర్మ పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ సిఆర్.శేషయ్య, తహశీల్దార్ హసీనా సుల్తానా, డిప్యూటీ తహశీల్దార్లు రుద్ర గౌడ్, రామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

బెదిరింపులకు భయపడొద్దు..

- ఎన్నికల ప్యాకేజీ కోసమే కోట్ల హరి ప్రచారం

- టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్

ప్రజాశక్తి- దేవనకొండ



ప్రచారంలో మాట్లాడుతున్న వీరభద్ర గౌడ్

నియోజకవర్గంలో వైసిపి బెదిరింపులకు భయపడొద్దని, తాము అండగా ఉంటామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ కార్యకర్తలకు సూచించారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని అలారుదిన్నె, కప్పట్రాళ్ల, జిల్లేడు బుడకల, పల్లెదొడ్డి, కె.వెంకటాపురం, బుర్రకుంట, నేలతలమర్రి, భైరవకుంట, దేవనకొండ గ్రామాల్లో పర్యటించారు. కప్పట్రాళ్ల గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలవర్షం, బాణసంచాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు మాట్లాడారు. కోట్ల హరి చక్రపాణి రెడ్డి ఎన్నికల ప్యాకేజీ కోసమే ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. 2006లో మండలంలో జడ్‌పిటిసిగా వెంకటప్ప నాయుడుపై ఎన్నికల్లో రిగ్గింగ్ చేసి గెలిచారని, ప్రజాస్వామ్య బద్ధంగా ఆయన గెలవలేదని తెలిపారు. కర్నూలు ఎంపీ అభ్యర్థి కురువ నాగరాజుకు, ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జనసేన ఆలూరు ఇన్‌ఛార్జి తెర్నేకల్ వెంకప్ప, టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, టిడిపి నాయకులు ఉచ్చిరప్ప, బడిగింజల రంగన్న, రామారావు నాయుడు, మల్లయ్య, రాందాస్ గౌడ్, మల్లికార్జున గౌడ్, రాజశేఖర్ గౌడ్, మలకన్న, మాల బండ్లయ్య, సుభాన్, రాజా సాబ్, సర్పంచులు భాస్కర్, మహేశ్వర రెడ్డి, ఎంపిటిసి తిమ్మప్ప, నాయకులు వెంకటస్వామి గౌడ్, పురుషోత్తం గౌడ్, జనసేన, బిజెపి నాయకులు జగదీష్, వీరేష్, రవి, బడేసాబ్ పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

బీవీ గెలుపు కోసం

23వ వార్డులో ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టిడిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి గెలుపు కోసం 23వ వార్డులో ప్రచారం నిర్వహించారు. మంగళవారం వార్డు ఇన్‌ఛార్జి ఎస్.మహబూబ్ బాష అధ్యక్షతన 96, 97, 98వ బూత్ కన్వీనర్లు బి.విశ్వనాథ్, బత్తిన సూరి, బుడగ జంగం సురేంద్ర ఆధ్వర్యంలో మహిళా టీంతో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మహబూబ్ బాష మాట్లాడారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజలు పూర్తిగా ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కుటుంబాలు గడవని పరిస్థితి నెలకొందన్నారు. 'బటన్ నొక్కుతా.. బటన్ నొక్కుతా' అంటూ నిత్యావసర సరుకుల ధరలను పెంచి పేదల పీకలు నొక్కారని విమర్శించారు. బాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు, ఓటర్లకు మంచి జరిగే విధంగా వారి కుటుంబాలకు భరోసానిచ్చే విధంగా, ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ.జయనాగేశ్వర రెడ్డికి, కర్నూలు ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సీనియర్ నాయకులు, వ్యాపారి మూర్తి స్వామి, బి.పెద్దయ్య, సి.చంద్రశేఖర్, రంజిత్ నాయుడు, ఎస్ఎమ్‌డి.కైఫ్, అజాం, బి.చంద్ర, ఏటిగడ్డ హరి, గొల్ల మద్దిలేటి, రామాంజనేయులు, రంగన్న, హనుమాపురం శీను గౌడ్, మహిళా టీం నాయకులు అన్నపూర్ణమ్మ లక్ష్మీదేవి, ఈరమ్మ, కౌసర్ భాను పాల్గొన్నారు.

పార్థసారధి మతిభ్రమించి మాట్లాడుతున్నారు

- వైసిపి సీనియర్ నాయకులు రాఘవేంద్ర ఆచారి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి మతిభ్రమించి మాట్లాడుతున్నారని వైసిపి పెద్దహరివాణం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచి హెచ్.రాఘవేంద్ర ఆచారి, వైసిపి నాయకులు వీరేష్, గర్జప్ప తెలిపారు. మంగళవారం మండలంలోని పెద్దహరివాణం గ్రామంలోని రాఘవేంద్ర ఆచారి స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రచారంలో భాగంగా గ్రామంలో పర్యటించిన డాక్టర్ పార్థసారథి అవాస్తవాలు మాట్లాడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో ప్రభుత్వాస్పత్రి మంజూరయితే స్థలం ఇవ్వడానికి గ్రామస్తులు ఎవరూ ముందుకు రాకపోవడంతో తమ కుటుంబం స్థలం ఇచ్చిందని తెలిపారు. మిగతా పొలాన్ని తాము అమ్ముకుంటే ఆస్పత్రి స్థలాన్ని అమ్ముకున్నారని ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఇనాం భూముల అమ్ముకున్నారని అవాస్తవాలు మాట్లాడుతున్నారని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయానికి వస్తే ఇనాం భూమి ఎంత ఉందనే విషయాలు చూపిస్తామని అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రూ.80 కోట్లతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మహాయోగి లక్ష్మమ్మ తూము ఏర్పాటు, సంతేకుడ్లూరు గ్రామం వద్ద ఎస్ఎస్ ట్యాంకు నిర్మించిన ఘనత ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కచ్చితంగా ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డిని అత్యధికంగా మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు బజారప్ప, హనుమంతప్ప, మర్రి లింగప్ప, లింగారెడ్డి, ఈరప్ప, డబ్బా గాదిలింగ, బండ్ర సిద్ధప్ప, ఢాబా చంద్ర రెడ్డి, మల్లి రెడ్డి, హుస్సేనప్ప పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు



కొత్తపల్లిలో వర్షానికి పొలాల్లో నిలిచిన నీరు

ఉమ్మడి జిల్లాలో ఉరుములు, మెరుపుల వాన

ప్రజాశక్తి - కొత్తపల్లి

కర్నూలు , నంద్యాల జిల్లాలో మంగళవారం సాయంత్రం అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. గాలి ఎక్కువగా ఉండటంతో వర్షం తక్కువగా పడింది. నంద్యాల, కర్నూలు జిల్లా కేంద్రాల్లో వాతావరణం కొంత చల్లబడింది. నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలో వేకుజాము నుంచి ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం వచ్చింది. రాత్రి రెండు గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు వర్షం బీభత్సం సృష్టించింది. ఈ వర్షంతో వాతావరణం కాస్తా చల్లబడింది. వేసవి దుక్కులకు ఈ వర్షం ఎంతో దోహద పడుతుందని రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఎర్రమఠం, ముసలిమడుగు, గుమ్మడాపురం, సింగరాజుపల్లె, శివపురం, లింగాపురం, గోకవరం, ఎదురుపాడు, కొక్కెరంచ, దుద్యాల, నందికుంట, వీరాపురం, గువ్వలకుంట్ల గ్రామాలతో పాటు కొత్తపల్లి మండల కేంద్రంలో 50.6 మి.మీల వర్షపాతం నమోదయింది.



పడిదంపాడులో మురళీకృష్ణ ప్రచారం

తాగు, సాగునీటి కోసం ఒత్తిడి చేస్తా

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

కోడుమూరు నియోజకవర్గంలోని ప్రజలకు తాగు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తానని కోడుమూరు కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణ హామీ ఇచ్చారు. మంగళవారం కర్నూలు మండల పరిధిలోని పడిదంపాడు గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను అసెంబ్లీకి పంపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తానన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.



ఇంటింటి ప్రచారంలో జిలానీబాష

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరం నగరంలో వన్ టౌన్ ఏరియాలో కర్నూలు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జిలానీ బాష ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం చేస్తుండగా వర్షం సైతం లెక్కచేయకుండా కార్యకర్తలు పిల్లలు ప్రజలు అభిమానంతో జిలాని భాషను ఆహ్వానించారు. మన కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ జిలానీబాష వర్షం సైతం లెక్కచేయకుండా ప్రచారం చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టి కృతజ్ఞతగా ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీని వరుణ దేవుడు కూడా ఆశీర్వదించాడని ఆనంద వ్యక్తం చేశారు. ఎండలు మండుతూ ప్రజలకి వర్షం పడడం వల్ల కొంచెం ఎండ తాపం నుండి తప్పించాడని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ జిలాని బాష , కాంగ్రెస్ సీనియర్ నేతలు ఇతర కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ప్రచారం కూడా జోరుగా కొనసాగింది.



దామోదరం సంజీవయ్య చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న బాబురావు, తదితరులు

దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

దళిత జనబాంధవుడు దామోదరం సంజీవయ్య అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె. బాబురావు అన్నారు. మంగళవారం నగరంలోని కర్నూలు డిసిసి కార్యాలయంలో దామోదరం సంజీవయ్య 52 వ వర్ధంతిని నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిసిసి అధ్యక్షులు బాబురావు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షులుగా, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి దేశానికి ఎన్నో సేవలు అందించిన మహనీయడు సంజీవయ్యను స్మరించుకోవడం గర్వకారణమన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, కోడుమూరు కాంగ్రెస్‌అభ్యర్థి పి మురళీకృష్ణ, కర్నూలు అభ్యర్థి షేక్ జిలాని బాష, పిసిసి ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, డిసిసి గౌరవాధ్యక్షులు ఉండవల్లి వెంకటయ్య, డిసిసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం, డిసిసి ఉపాధ్యక్షులు బి బతుకన్న, డిసిసి ప్రధాన కార్యదర్శులు సయ్యద్ నవీద్, ఎన్ చంద్రశేఖర్, జిల్లా ఎస్‌సి సెల్ చైర్మన్ ఎండ్లూరి లాజరస్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు ఉండరాదు

జిల్లా ఎన్నికల అధికారి సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చే ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చెయ్యాలని సంబంధిత సిబ్బందిని జిల్లా ఎన్నికల అధికారిజిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు.మంగళవారం నగరంలో ప్రభుత్వ బాలుర పాఠశాల, బి.క్యాంపులో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చే ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, షెడ్స్ ఏర్పాటు చెయ్యాలని సంబంధిత సిబ్బందిని అదేశించారు. ఈనెల 8వ తేదిలోపు అందరూ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. అదే విధంగా ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చెయ్యాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి ఫెసిలిటేషన్ సెంటర్ కు వచ్చే ఉద్యోగులు పోలింగ్ రూమ్ ల వద్ద ఐదు మంది కంటే ఎక్కువగా నిలబడి వేచి ఉండకుండా వారికి ఇచ్చిన టోకెన్ ప్రకారం క్యూలైన్ పాటించాలన్నారు. కేటాయించిన టోకెన్ నెంబర్ వచ్చే వరకు ఫెసిలిటేషన్ కేంద్రం ఆవరణంలో ఏర్పాటు చేసిన షెడ్స్ లో వేచి ఉండాలన్నారు. పాణ్యం రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : వేసవి శిక్షణ శిబిరం కర్నూలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం డిప్యూటీ లైబ్రరేరియన్ పెద్దక్క ప్రారంభించారు. ఐదు సంవత్సరాల నుండి పది సంవత్సరాల పిల్లలు, విద్యార్థులు ఈ క్యాంప్‌కు రావచ్చన్నారు. ఈ క్యాంపులో బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్ ,ఇంగ్లీష్ గ్రామర్ ,డ్రాయింగ్, గేమ్స్, ఈజీ మెథడ్ మ్యాథ్స్ తదితర తరగతులను నిర్వహిస్తారన్నారు. అర్హులైన విద్యార్థులు లైబ్రరీ రావాలని కోరారు.

ఐదేళ్లు ప్రజలకు కష్టం రాకుండా చూసుకుంటా : టిజి భరత్



ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఒక్కసారి తనకు ఓటు వేసి గెలిపిస్తే.. ఐదేళ్లపాటు కర్నూలు నియోజకవర్గ ప్రజలకు కష్టం రాకుండా చూసుకుంటానని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి టిజి. భరత్ అన్నారు. నగరంలోని 45వ వార్డు మమతా నగర్, ఆయుష్మాన్ ఆసుపత్రి ప్రాంతం, 44వ వార్డు రామలింగేశ్వర్ నగర్, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో టిజి.భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. డమ్మీ ఇవిఎం మిషన్లు చూపించి.. ఎలా ఓటు వేయాలో ప్రజలకు వివరించారు. టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివద్ధి చెందుతుందని అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో పెట్టుబడులు రాక రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. ఉద్యోగాల నోటిఫికేషన్లు లేక యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్నారని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ప్రత్యేక రాయితీలు ప్రకటించిఏపికి కంపెనీలు తీసుకువస్తారని అన్నారు. ఇక కర్నూలుకు తాను ఎమ్మెల్యే అయ్యాక ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటానని భరోసా ఇచ్చారు. పారిశ్రామికవేత్తగా తనకు ఉన్న అనుభవంతో కర్నూలుకు పరిశ్రమలు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఐదేళ్లలో కర్నూలు రూపురేఖలు మార్చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇచ్చి.. తన పనితీరు చూడాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, జనసేన నాయకులు, బూత్ ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో రైతులకు అన్యాయం

టిడిపి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు బిసి జనార్దన్ రెడ్డి, బైరెడ్డి శబరి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : వైసిపి ప్రభుత్వంలో రైతులకు సాగునీరు అందించడంలో నిర్లక్ష్యం చేశారని, కనీసం పల్లెల్లో ప్రజలకు తాగునీటిని సైతం అందించలేని దుస్థితిలో సిఎం జగన్‌మోహన్ రెడ్డి ఉన్నారని టిడిపి బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి, ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి విమర్శించారు. మంగళవారం మండలంలోని చింతలాయపల్లె, కొలిమిగుండ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలోనే సింగిల్ విండో విధానం ద్వారా రాంకో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేశామన్నారు. 15 ఏళ్ల తర్వాత కూడా రాంకో సిమెంట్స్‌కు భూములు ఇచ్చిన వారికి రూ.37 కోట్లు ఇప్పించిన ఘనత తనదన్నారు. ఎన్నికల కోడ్ అయిపోయిన తర్వాత వాల్మీకి సంఘానికి రూ.10 లక్షలు డిపాజిట్ చేస్తానన్నారు. కొలిమిగుండ్లలో ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి 2 సెంట్లు స్థలం ఇచ్చి బిల్డింగ్ కట్టిస్తామని హామీనిచ్చారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో నంద్యాల ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి, బనగానపల్లె ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బైరెడ్డి శబరి మాట్లాడుతూ బనగానపల్లెలో బిసి జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంటే ఓర్వలేక వైసిపి నాయకులు దాడి చేయడం అన్యాయమన్నారు. వైఎస్. జగన్మోహన్ రెడ్డి సొంత చిన్నాన్న కూతురుకు న్యాయం చేయలేకపోయారని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో రౌడీల రాజ్యాం పాలన సాగిందని, మహిళలకు న్యాయం జరగడం లేదన్నారు. ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. తెలుగుదేశం పార్టీకి సైకిల్ గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు. టిడిపి సీనియర్ నాయకులు ఐవి పక్కిరా రెడ్డి, మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, విఆర్ లక్ష్మిరెడ్డి, ఓ బాల్ రెడ్డి పులి ప్రకాష్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, తెలుగు యువత మండల కార్యదర్శి నంద్యాల ప్రసాద్, తెలుగు యువత మండల అధ్యక్షులు గొంగటి హుస్సేన్ రెడ్డి విజయభాస్కర్ రెడ్డి శివరామిరెడ్డి కె ఖీష్ణ రంగారెడ్డి, వెంకట్రామిరెడ్డి, జయలక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిసి జనార్దన్ రెడ్డి, వేదికపై ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి

టిడిపి హయాంలోనే అభివృద్ధి : బిసి ఇందిరా

సంజామల : గ్రామాల్లో నాడు టిడిపి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి జరిగిందని, వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా విమర్శించారు. మంగళవారం మండలంలోని పేరుసోమల, రామిరెడ్డిపల్లి గ్రామాలలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బిజీ జనార్దన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప పేరు సోములలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రస్తుత వైసిపి నాయకుడు షాదిఖానా కట్టిస్తానని మాట ఇచ్చి కట్టించలేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత షాదిఖానా కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలలో ఎమ్మెల్యేగా బీసీ జనార్దన్ రెడ్డికి, ఎంపీగా బైరెడ్డి శబరికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు సురేష్ రెడ్డి, మద్దిలేటి రెడ్డి, శంకర్ రెడ్డి, శీర్ల వెంకటేశ్వర్లు, చిన్న శేఖర్ రెడ్డి, నాగిరెడ్డి, మోహన్, మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిసి ఇందిర

అవుకు : టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి పేర్కొన్నారు. అవుకు మండలం కొనుకుంట్ల గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు గుడాల సోదరులు మురళీధర్ రెడ్డి, ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలోఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. బనగానపల్లె ఎమ్మెల్యేగా బిసి జనార్దన్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచి గూడాల రామకృష్ణారెడ్డి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.